# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 57 పేజీలు - 6 సోమవారం 20 జనవరి 2025

## ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్




తొలి అక్షరం/మెట్‌పల్లి, జనవరి 19: మార్టిగేజ్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిఫొద్దీన్‌ను సస్పెండ్ చేస్తూ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో అదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ బాల్‌సింగ్‌కు సబ్ రిజిస్ట్రార్‌గా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. కాగా, ఐడీ లాక్ చేయడంతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది.



- చివరి రోజుల వరుసగా పారిశ్రామికవేత్తలతో భేటీలు
- దావోస్‌కు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి బృందం
- నేటి నుంచి వరల్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు

# ముగిసిన సీఎం సింగపూర్ పర్యటన

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 19 :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్ కు బయలుదేరారు. సోమవారం దావోస్ కు చేరుకునిఅక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్య స్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయలుదేరింది.సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది. చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్,

వివరాలు 2లో

## ఆ విధ్వంసం గురించి చింతించొద్దు



- మోడీ, చంద్రబాబు నాయకత్వంలో మూడింతల ప్రగతి సాధిస్తాం
- ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారు
- ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం
- ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా

తొలి అక్షరం/అమరావతి,జనవరి 19 : విపత్తుల వేళ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బం దిని చూస్తే ప్రజలు నిశ్చింతగా ఉంటారని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సేవలను ఇతర దేశాల నేతలూ ప్రశంసించారని గుర్తుచేశారు. ఆదివారం విజయవాడ సమీపంలోని కొండపా వులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షా పాల్గొని ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అనూహ్య విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలిసిందే. అప్పుడు జరిగిన విధ్వంసం గురించి చింతించకండి. ఏపీ అభివృద్ధి కోసం సీఎం

వివరాలు 2లో



## రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి జాబితా రెడీ కాలేదు : భట్టి విక్రమార్క

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 19 :రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి లిస్ట్ తయారు కాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏ లిస్ట్ అయినా గ్రామాల్లోనే తయార వుతుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జనవరి 26 నుంచి రైతు భరోసా,

వివరాలు 2లో

# కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం

## - బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 19 :కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయాక మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎక్స్ వేదికగా విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ పట్ల ప్రదర్శిస్తున్న వైఖరికి, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఉన్న అదే కేజ్రీవాల్ పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని పరిశీలిస్తే అది తెలుస్తుందని అన్నారు.ఇండియా కూటమిలో ఉన్నంతవరకు వివేకవంతుడు, నీతిమంతుడిగా కనిపించిన కేజ్రీవాల్ కూటమి నుంచి బయటకు రాగానే ఆప్ అవినీతి పార్టీకి వారికి




కనిపిస్తుందని విమర్శించారు. రాజకీయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక పాఠ్యపుస్తకమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన

వివరాలు 2లో

## సూపర్ గేమ్ ఛేంజర్‌గా రీజినల్ రింగ్ రోడ్

- ఐదు ప్యాకేజీల్లో ఉత్తర భాగం పనులు
- తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మాణం
- ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనా రూ. 7,104.06 కోట్లు
- మారనున్న గ్రామాల రూపు రేఖలు




# పల్లె నుంచి పట్నం బాట

- ముగిసిన సంక్రాంతి సెలవులు
- విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో కిటకిట



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 19 : పల్లె నుంచి పట్నం బాట పట్టారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సెలవులు ముగిశాయి. సోమవారం నుంచి విద్యా సంస్థలు తిరిగి తెరుచుకోనున్నా యి. ఈ నేపథ్యంలో, సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వచ్చిన వారు పిల్లలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో కుటుంబాలతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. దాంతో బస్సులు, రైళ్లు క్రిక్కిరిసిపోయాయి. తిరుగు ప్రయాణ మవు తున్న వారితో విజయవాడ బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్‌లో రద్దీ విపరీతంగా పెరిగింది. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎపిఎస్‌ఆర్‌టిసి పలు ప్రాంతా లకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్, బెంగళూ రు, చెన్నై నగరాలకు ఆర్‌టిసి

వివరాలు 2లో

## ఘట్కేసర్‌లో రోడ్డు ప్రమాదం: 35 మందికి గాయాలు

తొలి అక్షరం/ఘట్కేసర్,జనవరి 19 : మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్కేసర్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్ జాతీయ రహదారిపై డిసిఎం బ్రేక్ లు ఫెయిల్ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో 35 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఉప్పునూతల గ్రామానికి చెందిన 35 మంది యాదగిరి గుట్టకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.




## కాంగ్రెసోళ్లు అందుకే అందినకాడికి దండుకుంటున్నారు: ఈటల

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 19 : ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన మీద పట్టు ఉందా? అని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. అధికారుల మీద మంత్రులకు పట్టు ఉందా? అని అడిగారు. అధికారుల బ్రోకర్ల లాగా మారిపోయి వేధిస్తున్నారని,50 వేల నుండి 2 లక్షల వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. 7 నుంచి10 శాతం లంచం ఇస్తే తప్ప బిల్లు బయటకు రాని పరిస్థితి నెలకొందని, ఇళ్ళల్లో ఉండేవాళ్ళు

వివరాలు 2లో

## ఆదిలాబాద్‌లో రోడ్డు ప్రమాదం

### - 47 మంది భక్తులకు గాయాలు



తొలి అక్షరం/నార్నూర్,జనవరి 19: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో

వివరాలు 2లో

## ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇళ్ల కోసం హౌసింగ్ శాఖను పునరుద్ధరించాం
- హౌసింగ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 19 : కూడు గూడు గుడ్డ..గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని, అలాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ, క్యాలండర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నిక్ల ప్రారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాల్లో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. పేదలకు ఇళ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖల్లో విలీనం చేసిందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల నిర్మాణం, అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందన్నారు.

వివరాలు 2లో

## ముగిసిన సీఎం సింగపూర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్డ్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు.విజయవంతమైన సింగపూర్ పర్యటన : సింగపూర్‌లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

## కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

హామీల అమలు కోసం ఏడాది కాలంగా తెలంగాణలోని విద్యార్థులు, రైతులు, వృద్ధులు, మహిళలు ఏడాదికాలంగా నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీ అవే తరహాలో హామీలను ప్రజలకు ఇస్తుందని మండిపడ్డారు. ఢిల్లీ ఓటర్లను మోసం చేయడానికి ముందు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి, వారి అనుభవాలను తెలుసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సూచించారు.

## రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి జాబితా రెడీ కాలేదు : భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు.రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరి సమక్షంలోనే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నామని భట్టి తెలిపారు. భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు ఇచ్చామని చెప్పారు. ఈ నెల 26 నుంచి మొదలు కానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తారని పునరుద్ఘాటించారు.


## ఆదిలాబాద్‌లో రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. మాలేపూర్ ఘాట్‌లో యాత్రికులతో వెళ్తున్న వాహనం బోల్తాపడడంతో 47 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను వివిధ ఆస్పత్రులకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గుడిహత్నూర్ మండలం సూర్యగూడ గ్రామానికి చెందిన 60 మంది ఆదివాసీలు జంగుబాయి ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## పసుపు బోర్డు ప్రారంభానికి పిలవకపోవడం బాధాకరం: ఎమ్మెల్సీ కవిత

**తొలి అక్షరం/నిజామాబాద్,జనవరి 19:** పసుపు బోర్డు ప్రకటనను స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం పసుపు బోర్డుపై కవిత మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. బోర్డు ప్రారంభ కార్యక్రమానికి మమ్మల్నీ పిలవకపోవడం చాలా బాధాకరమని ఆమె అన్నారు. పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటు తీరును వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.పసుపు బోర్డ్ పోరాటం ప్రారంభించిందే తామని.. ఎంపీ అరవింద్ వెకిలిమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే స్పైసెస్ బోర్డు ఏర్పాటైందని.. పసుపు రైతుల కోసం త్రిముఖ వ్యూహం ఉండాలన్నారు. పసుపు పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కవిత అన్నారు. కాగా, పసుపు రైతులకు కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డును ప్రారంభించిన సంగతి తెలిసిందే.



## ఆ విధ్వంసం గురించి చింతించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబుకు ప్రధాని మోడీ అండదండలు ఉన్నాయని, నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తామని స్పష్టం చేశారు. ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్తామన్నారు. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని బుట్టదాఖలు చేసిందని, హడ్కో ద్వారా అమరావతికి రూ.27వేల కోట్ల సాయం అందిస్తున్నామన్నారు.ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని, 2028లోపు ఏపీ మొత్తం పోలవరం ద్వారా నీళ్లు పారిస్తామన్నారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా అన్నారు. తెలుగులో ప్రసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని, ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు.

# సూపర్ గేమ్ ఛేంజర్‌గా రీజినల్ రింగ్ రోడ్

- ఐదు ప్యాకేజీల్లో ఉత్తర భాగం పనులు
- తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మాణం
- ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనా రూ. 7,104.06 కోట్లు
- మారనున్న గ్రామాల రూపు రేఖలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 19:** తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్ నిలవనుంది. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా సగం తెలంగాణను చుట్టేసేలా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఉత్తర భాగం పనులను ఐదు ప్యాకేజీల్లో చేపట్టాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు టెండర్లను సైతం ఆహ్వానించింది. గ్రీన్‌ఫీల్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా వ్యవహరించే ఈ ప్రాజెక్టును తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మించనుంది. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నారు.ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనాను రూ. 7,104.06 కోట్లుగా కేంద్రం నిర్ణయించింది. ఉత్తరభాగంలో నిర్మించే రీజినల్ రింగు రోడ్డుకు 11 జాతీయ, రాష్ట్ర రహదారులు కనెక్ట్ కానున్నాయి. మహానగరం హైదరాబాద్‌తో పాటు నగర శివారులోకి కూడా రాకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. వివిధ జిల్లా కేంద్రాలకు కూడా తక్కువ సమయంలోనే నేరుగా చేరుకోవచ్చు. అంతర్రాష్ట్ర వాహనాలకు దూరాభారం చాలా వరకు తగ్గనుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంత పరిధిలో వీటి తాకిడి తగ్గే అవకాశాలున్నాయి. కనెక్టివిటీ పెరగడంతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు భావిస్తున్నారు. రీజినల్ రింగు రోడ్డుకు అనుసంధానమయ్యే జిల్లాల్లోనూ వ్యాపారరంగం మరింత వృద్ధి చెందనుందని చెబుతున్నారు.మారనున్న గ్రామాల రూపు రేఖలు : ఇంటర్‌ఛేంజ్‌ల వద్ద వివిధ ఆకృతుల్లో రోడ్లను నిర్మించనుండడంతో ఈ ప్రాంత




రూపురేఖలు మారనున్నాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా నిర్మించనున్నారు. భారత్‌మాల పరియోజన కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్‌ఏఐ ఈ రహదారిని నిర్మించనుంది. తెలంగాణ రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన ఎన్‌హెచ్ డివిజన్ సూచనలు, సలహాలు కూడా తీసుకుని ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రధానంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు నేషనల్ హైవేలు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. టోల్‌ప్లాజాలు, రెస్ట్‌రూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు. ప్రస్తుతం 4 లైన్ హైవేగా నిర్మిస్తున్నా.. భవిష్యత్తులో ఆరు, ఎనిమిది వరుసలుగా పెంచుకునే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.హైదరాబాద్ మహానగరంలో ఫోర్త్ సిటీ ఇప్పుడు హాట్ టాపిక్. రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని తీర్చిదిద్దనుంది. రాష్ట్రంలోని తొలి నెట్ జీరో సిటీ ఇదే కానుండడం గమనార్హం. నాలుగో నగరానికి హైదరాబాద్ నుంచి సులభంగా చేరుకునేందుకు ఎయిర్‌పోర్ట్ నుంచి ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ నుంచి ఫోర్త్ సిటీ ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నారు. ప్రతిపాదిత ప్రాంతాలైన బేగరికంచె, మీర్‌ఖాన్‌పేట్, ముచ్చెర్ల వరకు 330 అడుగుల వెడల్పుతో దారులు వేయనున్నారు. రావిర్యాల ఓఆర్ఆర్ నుంచి మీర్‌ఖాన్ పేట, ముచ్చర్ల, ఆమన్‌నగర్ మండలం ఆకుతోటపల్లె వద్ద ఆర్ఆర్ఆర్ కలుపుతో 40 కిలోమీటర్లు ఇందులో ఉంది. అలాగే రాజేంద్రనగర్ నుంచి ఫోర్త్ సిటీ వరకు మెట్రో మార్గాన్ని పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ క్రమంలో ఆ మూడు గ్రామాలు బంగారమయం కానున్నాయి. అక్కడి భూములు, ఇళ్ల ధరలు భారీగా పెరగనున్నాయి.4000 ఎకరాల్లో నెట్ జీరో సిటీ నిర్మాణం : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట, బేగరికంచె గ్రామాల్లోని 4000 ఎకరాల్లో నెట్ జీరో సిటీ నిర్మాణం జరగనుంది. వచ్చే 50 సంవత్సరాల వరకు మారనున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో దశల వారీగా ఈ సిటీ అందుబాటులోకి రానుంది. ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వాటి కోసం 9 వేల ఎకరాలు కేటాయించనున్నారు. లైఫ్ సైన్సెస్ జోన్‌లో ప్రాణాధార మందుల ఉత్పత్తి, పరిశోధన చేసే కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. బేగరికంచె ప్రాంతంలో విశ్వ విద్యాలయ జోన్, వాణిజ్య నివాసాలు నిర్మాణం కోసం ఇప్పటికే భూముల ఎంపిక జరిగినట్లు సమాచారం. వినోద జోన్లు, నివాస ప్రాంతాలు, పరిశ్రమలు వంటి వాటి కోసం విద్యుత్తు సరఫరాపై ప్రణాళికలు వేస్తున్నారు.13,972 ఎకరాల్లో నగరం నిర్మాణం : రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, ముచ్చర్ల, బేగరికంచె ప్రాంతాల్లో నాలుగో సిటీ నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. మొత్తం 13,972 ఎకరాల్లో ఈ నగరం నిర్మాణం కానుంది. ఇందులో వివిధ విభాగాలు, ఉప కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు భూములు కేటాయించనున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నెట్ జీరో సిటీలో 33 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. వాణిజ్య పంటలు, చెట్లు, రహదారుల వెంట మొక్కల పెంపకం వంటివి ఉండనున్నాయి. పచ్చదనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా హైదరాబాద్ నగరంతో పోలిస్తే నాలుగో నగరంలో ఉష్ణోగ్రతలను 2-3 డిగ్రీలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇళ్లు, పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ రూపకల్పన జరుగుతోంది. వ్యర్థ జలాలను శుద్ధీకరించి పునర్వినియోగించేందుకు వీలుగా టెక్నాలజీని ఉపయోగించనున్నారు.

## పల్లె నుంచి పట్నం బాట

(మొదటి పేజీ తరువాయి)

అదనపు బస్సులు నడిపింది. ఆదివారం విజయవాడ నుంచి ఆర్‌టిసి 133 అదనపు బస్సులు నడిపింది.ఈ స్పెషల్ బస్సుల్లో సాధారణ చార్జీలే వసూలు చేశారు. అయితే, ఈ అదనపు బస్సుల్లో అడ్వాన్స్ బుకింగ్ సదుపాయం ఉండదని ఆర్‌టిసి స్పష్టం చేసింది. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. హైదరాబాద్-విజయవాడ హైవేపై నెమ్మదిగా వాహనశ్రేణి కదిలింది. చౌటుప్పల్ పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ చోటు చేసుకుంది. సాధారణంగా ఈ టోల్‌ప్లాజా మీదుగా రోజుకు దాదాపు 36 వేల వాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈ నెల 9 నుంచి 19 వరకు ప్రతి రోజు 70 నుంచి 80 వేల వాహనాలు రాకపోకలు సాగించినట్లు ఎన్‌హెచ్‌ఐఎ అధికారులు వెల్లడించారు. చిట్యాల, పెద్ద కాపర్తి, చౌటుప్పల్ కూడళ్లలో సైతం వాహనాల రద్దీ నెలకొంది. తూప్రాన్ పేట, ఆందోల్ మైసమ్మ ఆలయం వద్ద వాహనాల రద్దీ కొనసాగగా, అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్ కూడలిలో వాహనాల రద్దీ పెరిగింది.మరోవైపు ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో రైల్వే శాఖ అదనపు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే చాలా రైళ్లను నడిపిస్తుండగా మరో 8 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. జనవరి 18, 19, 20 తేదీల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయని అధికారులు ఇప్పటికే స్పష్టపర్చిన సంగతి విదితమే. అయితే భారీ సంఖ్యలో పల్లె నుంచి ప్రయాణీకులు పట్నం బాట పడుతున్న దృష్ట్యా సోమవారం సైతం ప్రయాణీకుల రద్దీ కొనసాగే అవకాశం ఉంది. అందుకనుగుణంగా ఎపిఎస్ఆర్‌టిసితో పాటు సౌత్ సెంట్రల్ రైల్వే సైతం ప్రత్యేక రవాణా సౌకర్యాలను కల్పించిన సంగతి ఈ సందర్భంగా గమనార్హం.

## కాంగ్రెసోళ్లు అందుకే అందినకాడికి దండుకుంటున్నారు: ఈటల

(మొదటి పేజీ తరువాయి)



కూడా దుఃఖానాలు తెరిచారని, అత్యంత అసమర్థ, అవినీతి, సమన్వయం లేని పాలన రేవంత్ రెడ్డి పాలన అని ఈటెల రాజేందర్ దుయ్యబట్టారు. మళ్ళీ అధికారంలోకి వస్తామో లేదో అని అందినకాడికి దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. జవహర్ నగర్ కూల్చివేతలపై ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. పేదల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇది నిజాం సర్కార్ కాదు అని, బాస్ ల ఆదేశాల మేరకు పనిచేసే అధికారులు, పోలీసులు మారకపోతే శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు.బిజెపి నేతలు బద్దం బాల్ రెడ్డి, దత్తాత్రేయ, నరేంద్రలు అండగా నిలబడి పేదలకు ఇల్లు ఇప్పించారని, బిజెపి నాయకులు పేదలకు అండగా ఉన్న చరిత్ర ఉందని, నిర్భందాలకు ఎదిరించి నిలబడ్డారని కొనియాడారు. ఆ గూడు చెదరగొట్టాలని ప్రయత్నిస్తే ఖబర్ధార్ అని హెచ్చరించారు. బిజెపి పార్టీ ఎదుగుదుల ఇష్టం లేనివారు అబద్దాల పుట్టిస్తారని, అలాంటి వాటిని తాము పట్టించుకోమన్నారు. మల్కాజిగిరిలో ఓడిచడం రేవంత్ జేజమ్మ తరం కాదు అని అప్పుడు చెప్పానని, ఇప్పుడు చెప్తున్నా.. రాబోయే రోజుల్లో బిజెపిని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. రేపటి శకం బిజెపిదిననే ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు.

## ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గ్యారంటీల పథకాల్లో ఇందిరమ్మ ఇళ్ల థకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని,దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సేనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..?

- ప్రజాపాలన దరఖాస్తులకూ రేషన్ కార్డులు
- ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం: మాజీ మంత్రి హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 19:** కుల గణన దరఖాస్తులతోపాటు, ప్రజాపాలన దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం అని ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..? అని ప్రశ్నించారు. పేదలకు రేషన్ కార్డులు అందకుండా చేస్తున్నారని, కోతలు విధిస్తున్నారని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాయడంతో పాటు, పత్రికా సమావేశం నిర్వహించి నిలదీస్తే గాని ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కాలేదని ఒక ప్రకటనలో విమర్శించారు. ఆదాయ పెంపు విషయంలో ప్రభుత్వం మౌనంగా ఉండటం వల్ల లక్షల మంది నిరుపేద వర్గాలు రేషన్ కార్డులకు దూరం అవుతాయని మరొక్క సారి గుర్తు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పొందేందుకు వీలుగా కెసిఆర్ ఆదాయ, భూ పరిమితి నిబంధనల్లో మార్పులు చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60 వేలు, పట్టణంలో 75 వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50 వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారని పేర్కొన్నారు. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట 5 ఎకరాలుగా ఉన్న పరిమితిని మాగాణి మూడున్నరకు, మెట్ట ఏడున్నర ఎకరాలకు పెంచారని, దీనివల్ల లక్షల మంది నిరుపేదలకు రేషన్ కార్డు పొందే అర్హతను కెసిఆర్ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆదాయ పరిమితితోపాటు భూ పరిమితి పెంచుతూ నిబంధనల్లో మార్పు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తద్వారా ఆశాలు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు.. ఇతర అల్పాదాయ వర్గాలు, పేదలు రేషన్ కార్డులు పొందే వీలు ఉంటుందని స్పష్టం చేశారు.కాబట్టి పల్లెలు పట్టణాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, 20 రోజుల పనిదినాల నిబంధన తొలగించాలని, భరోసా పథకాన్ని ఉపాధి హామీకి లింకు చేయకుండా అర్హులైన అందరికీ వర్తింప చేయాలని కోరారు.

# 20న (సోమవారం) ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 19:** మహబూబాద్ జిల్లా కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూఈ నెల 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సంబంధించి ఇంటింటి సర్వే నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున సోమవారం (ఈ నెల 20న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు, జర్నలిస్టులు



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 19:** దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన ఈనాడు జర్నలిస్ట్ జుజ్జూరు వెంకటేశ్వర్లు తల్లి జుజ్జూరు ముత్తిలింగమ్మ (74) ఆదివారం అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట నాయకులు పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టకోల సత్యనారా యణ, తండా రాములు,మార్త శ్రీనివాస్,రాచకొండ రామ్మూర్తి, గందసిరి లక్ష్మయ్య,మడుపు రామాచారి,కారుపోతుల రాములు ఉన్నారు.

# ఉరి వేసుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 19:** ఓ ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లిలో చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...పొడ్చన్ పల్లి గ్రామానికి చెందిన అరిగే కృష్ణ కూతురు సింధూజ(19) మెదక్ పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతుంది.గత నెల రోజులుగా కాలేజీకి వెళ్లకుండా ఇంట్లో దిగులుగా ఉంటుంది.కుటుంబీకులు కళాశాలకు కచ్చితంగా వెళ్ళమని చెప్పడంతో క్రమంలో ఆవేశానికి గురైన సింధూజ శనివారం మధ్యాహ్నం ఇంట్లో కుటుంబీకులు ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుంది.వెంటనే కుటుంబీకులు గమనించి స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందింది.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



# కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మట్ల కిషోర్



**తొలి అక్షరం/బయ్యారం, డిసెంబర్ 19:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం మండల అధ్యక్షులు మట్ల కిషోర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నో మారినప్పటికీ గత పది సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయకుండా మభ్యపెట్టుకుంటూ ఈ సంవత్సరం ఇస్తాం ఆ సంవత్సరం ఇస్తాం అంటూ కాలయాపన చేసిన ప్రభుత్వాలు చూసాం కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఆదివాసి నాయక నాయకపోడు సేవా సంఘం బయ్యారం మండల అధ్యక్షులు మట్ల కిషోర్అన్నారు ఈ కార్యక్రమంలోని మట్ల,పిచ్చయ్య దబ్బ, సాంబయ్య వెంకటేష్ వీరన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గురువులకు వందనం మేము మిమ్ములను మరువం ఏనాడు

- విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి గురువుల సూచన
- బాల్య మిత్రుల కలయిక ఆనంద దాయకం...
- 37 వసంతాలలో నాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్న వేల...





**తొలి అక్షరం/చిన్న గూడూర్ జనవరి 19:** విద్యార్థులుగా 1987 – 88 వ సంవత్సరంలో ZPSS చిన్న గూడూరు హైస్కూల్ నందు పదవ తరగతి పూర్తి చేసుకున్న వందరం నేడు ZPSS చిన్న గూడూరు హైస్కూల్ ఆవరణంలో 37వ వసంతాల వేడుక ను ఘనంగా ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి నాటి గురువులు చంద్రమౌళి, యాదగిరి, సారంగపాణి లను పూలాభిషేకంతో స్వాగతం పలికి, సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి సత్కరించి, గురువులకు సన్మానం చేశాము.ఈ కార్యక్రమంలో ముందుగా నాడు చదువు చెప్పిన గురువులు, పూర్వ విద్యార్థులు అమరులను స్మరించుకుని రెండు నిమిషాలు మౌనం పాటించాం... ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకొని వారి యొక్క అనుభవాలను, ఒకరి కొకరుగా చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నారు... నాటి గురువులైన యాదగిరి, చంద్రమౌళి, సారంగపాణి లను ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు... నాటి విద్యార్థులు దర్మసోత్ వెంకన్న, గాడిపెల్లి శ్రీహరి, నెహ్రూ, జంపాల చక్రధర్, జెట్టి వెంకన్న, డొనికెని వెంకన్న, శ్రీలత, పొన్నం రమేష్, నర్సయ్య, దేశగాని రమేష్, కోనం రమేష్, వీర నారాయణ, శ్రీదేవి, కృష్ణవేణి, నాగరాణి, వరలక్ష్మి, యాదగిరి, కాంతారావు, కిస్టు, మంగిలాల్ లు పాల్గొని, అందరూ కలిసి డ్యాన్సులు చేశారు. సాంస్కృతిక సారథి కొమురె వెంకన్న బృందం వారిచే పాడిన పాటలు మిమిక్రీ, ఆటా పాటలతో అందర్నీ ఉత్తేజ పరచారు... జబర్దస్త్ రాజమౌళి, బండ వెంకన్న, భరత్, జిన్నా, సురేష్, ప్రవీణ్ లతో పాటు మహిళా కళాకారులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- నందిగామ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తొలి అక్షరం/నందిగామ, జనవరి19:** నందిగామ గ్రామ పరిధిలోని విక్టరీ క్రీడా మైదానంలో నందిగామ ప్రీమియర్ లీగ్ – 2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు.గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు.నేటి యాంత్రిక జీవితంలో వ్యాయవం, ధ్యానం తో ఏకాగ్రత పెరిగి మనం చేసే పనిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,నందిగామ సిఐ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కృష్ణ,రాంరెడ్డి, హరినాద్ రెడ్డి, కృష్ణ గౌడ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రేట్రో సీడ్స్ వారి మిరప "కార్గో రకం రైతు ప్రదర్శన క్షేత్రం

- కార్గో విత్తనాం ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటుంది...
- ముడుత తెగుల్లను, నల్లిని రానీయకుండా రోగ నిరోదక శక్తి కలిగి ఉంటుంది...
- కాయ పొడవు, తాలు శాతం తక్కువగా ఉంటుంది మంచి రంగుతో అధిక దిగుబడులను ఇస్తుంది...





**తొలి అక్షరం/గార్ల, డిసెంబర్ 19:** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం చిన్న కిష్టాపురం లో ఇస్లావత్, మోతిలాల్ అనే రైతు మిరప వ్యవసాయ క్షేత్రంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ ప్రదర్శన క్షేత్రానికి ముఖ్యఅతిథిగా రవి మరియు రేట్రో కంపనీ ఆర్ఎం రాము మాట్లాడుతూ ఈ రకం చాలా అద్భుతంగా కాస్తుంది నల్లిని తట్టుకునే గుణం ఉంటుంది సాయిల్ కి వాతావరణం తట్టుకునే అనుగుణంగా ఉంటుంది. కాయ పొడవుగా ఉంటుంది చెట్టు కింది భాగం నుండి పై చివరి భాగం వరకు కూడా ఒకే సైజులో కాస్తుంది కాబట్టి ప్రతి చిన్న సన్నగా రైతులు ఈ సీడు పంటను వేసుకోగలరని. అలాగే ప్రతికూల వాతావరణాన్ని అదిగమించి ముడుత తెగుల్లను తట్టుకోని, రోగ నిరోదక శక్తి కలిగి కాయ పొడవు, మంచి రంగు, మచ్చను, నల్లిని తట్టుకోని తట్టుకొని అధిక దిగుబడులతో లాభాలను ఇచ్చే రకం ఆ చుట్టుపక్కల గ్రామాల నుండి 500 మంది రైతులందరికీ రెట్రో కంపెనీ వారి కార్గో సీడ్ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు . అలాగే మిరప పంటలో తీసుకోవలసిన మెళుకువలను మరియు జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మట్ల, కిషోర్ గుగులోత్, వీరు నాయక్ , భూక్యా, మోహన్, మాలోత్, నవీన్, హుస్సేన్ , నాగన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో మామిడి తోటలో యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు అవగాహన: ఏఓవినయ్ కుమార్



**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 19:** మామిడి తోటల లో సస్య రక్షణ చర్యలు తో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి: జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న. ఆదివారం నాడు నరసింహుల పేట మండలంలోని పలు గ్రామాల్లో సాగులో ఉన్న మామిడి తోటలను మండల వ్యవసాయ అధికారి గంధం. వినయ్ కుమార్ తోకలిసి సందర్శించి రైతులకు పలు సూచనలు తెలియజేసినారు. తేనెమంచు పురుగు నివారణకు లీటర్ నీటికి రెండు గ్రాముల ఎసిఫేట్ ం ఆకు మచ్చ నివారణకు రెండు గ్రాముల సాఫ్ కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసేటప్పుడు చెట్టు మొత్తం తడిచే విధంగా మొదలు కూడా తడిచే విధంగా పిచికారి చేయాలి. మామిడికాయలు నాణ్యత కొరకు పిందె దశలో, నిమ్మకాయ దశలో ఉన్నప్పుడు ఫ్రూట్ బ్యాగింగ్ చేయాలి. దీనివల్ల కాయలు ఆకర్షణీయం గా, మంచి రంగుతో ఉండి మార్కెట్లో మంచి గిరాకీ వస్తుంది. మామిడికాయలను పక్వ దశలో కోసి కార్బైడ్ రహితంగా మాగించి రైతులు ఓన్ మార్కెటింగ్ చేసుకోవడం వలన నేరుగా రైతుకి మంచి ఆదాయం వస్తుంది. రైతులు సిఫారసు చేసిన ఎరువులు వాడాలి. వర్షాకాలం ఆరంభ సమయంలో కొమ్మ కత్తిరింపులు చేసి, పచ్చి రొట్టెలు కూడా వేసి కలియదున్నాలి. నూతన రకాల సాగుతో పాటు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, అధిక సాంద్రతల మొక్కలు నాటడం లాంటి పలు పద్ధతులు పాటించాలి. మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, దశేరి, ఆమ్రపాలి, ఆల్ఫన్సో, గులాబీ, తెల్ల గులాబి, నీలం, పునాస తదితర నీ సాగు చేయాలి. ఈ కార్యక్రమంలో పలువు రైతులు పాల్గొన్నారు. జీనుగు మరియాన్నజిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి మహబూబాబాద్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్



**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 19:** మండలంలోని వంతటపల గ్రామంలో పంచాయితీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ యాకయ్య కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఇష్టాసారంగ ఆయనకు నచ్చినట్లుగా పనిచేస్తున్నారని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రభుత్వం అధికారులకు సూచనలు ఇస్తే వారికి నచ్చినట్లుగా పనిచేస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు పంచాయతీ కార్యదర్శిని కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు అడగగా ప్రభుత్వం ఏ నిర్ణయం వస్తే అదే చేస్తా అని అంతా నా ఇష్టం అని పంచాయతీ కార్యదర్శి అనడం వలన ఆదివారం పంచాయతీ కార్యదర్శి పై గ్రామ ప్రజలు అగ్రహం వ్యక్తం చేశారు కొంతమంది హైదరాబాదులో ఉండి వాళ్లకు రేషన్ కార్డులు వచ్చాయని గ్రామంలో ఉండి వాళ్లకు రేషన్ కార్డులు రాలేదని వాళ్లకు అన్యాయం జరిగిందని గ్రామ ప్రజలు ఆరోపించక పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూగ్రామ సభలో అప్లికేషన్ పెట్టుకోవాలని ఆయన పంచాయతీ కార్యదర్శి సూచించారు మా గ్రామానికి ఇలాంటి కార్యదర్శి అవసరం లేదు అధికారులు స్పందించి ఇతనిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు అధికా రులను కోరారు ఇప్పటికైనా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరారు.



# సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం

- టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి19:** సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం అని మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి అన్నారు.టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజేఏఫ్) రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి,సభ అధ్యక్షులు కోలేటి దామోదర్,సినీ నటులు నరేష్, పవిత్ర, జయసుధ, శివబాలాజీ లు ఆవిష్కరించారు.అందాల నటుడు శోభన్ బాబు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలుగు భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి,సిల్ వెల్ కార్పొరేషన్-శృతిలయ పౌండేషన్ వారు హైదరాబాద్ రవీంద్రభారతిలో సినీ స్వరాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శోభన్ బాబు 69 సినీ స్వరాలను నటుడు నరేష్ కు బహుకరించారు.అదేవిధంగా డాక్టర్ తనుగుల జితేందర్ రావు నీ శాలువా,మేమంటతో ఘనంగా సత్కరించారు.వారు మాట్లాడుతూ.... టివైజేఎఫ్ యూనిట్ ద్వారా డాక్టర్ తనుగుల జితేందర్ రావు తన సేవలను కొనసాగించడం అభినందనీయం అని అన్నారు.జర్నలిజం అనేది ఒక పవిత్రమైన వృత్తి అని,సమాజం పట్ల బాధ్యత గల వారిని గుర్తించి గౌరవించడం గొప్ప విషయమన్నారు.ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది మీడియానేనన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి వారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు,సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ రఫీ, శోభన్ బాబు అఖిలభారత సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ బాబు,శృతిలయ చైర్మన్ బక్క భీమ్ రెడ్డి,శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని,ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు,శోభన్ బాబు సేవాసమితి సేవాకర్తలు, ప్రముఖ గాయనీగాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అవయవ దాత సంతోష్ జయంతి వేడుకలు....

- అవయవ దాత సంతోష్ మరో ఏడుగురు జీవితాల్లో చిరంజీవిగా బ్రతికే ఉన్నాడు...
- మాజీ వైస్ ఎంపీపీ కందిమల్ల భరత్ బాబు....
- అమ్మ ఒడి(అనాధ )ప్రేమ శరణాలయంలో బియ్యం పండ్లు పంపిణీ....






**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 19:** దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలోని అమ్మ ఒడి(అనాధ )ప్రేమ శరణాలయంలో అవయవదాత ఊడుగుల సంతోష్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం గ్రామంలోని అమ్మ ఒడి(అనాద )ప్రేమ శరణాలయంలో సంతోష్ 18వ జయంతి వేడుకలను గ్రామ పెద్దలు, సంతోష్ తల్లిదండ్రులు, సంతోష్ చిన్ననాటి స్నేహితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నరసింహులపేట మాజీ వైస్ ఎంపీపీ గ్రామ పెద్దలు కందిమల్ల భరత్ బాబు మాట్లాడుతూ మృత్యుంజయుడు, అవయవదాత చిరంజీవి ఊడుగుల సంతోష్ కుటుంబ సభ్యులు, సంతోష్ చిన్ననాటి బాల్యమిత్రుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంతోష్ జయంతి సందర్భంగా అమ్మబడి ప్రేమ శరణాలయంలో సంతోష్ జయంతిని కేక్ కట్ చేసి,వృద్ధులకు బియ్యం, పండ్లు పంపిణీ చేయడం ఎంతో శుభ పరిణామమని అన్నారు. అదేవిధంగా తాను చనిపోతూ మరో ఏడుగురు జీవితాల్లో వెలుగు నింపిన చిరంజీవి సంతోష్ భౌతికంగా మన మధ్యలో లేకపోయినా మరో ఏడుగురు జీవితాల్లో బ్రతికే ఉన్నాడని అన్నారు. అదేవిధంగా సంతోష్ తల్లిదండ్రులు పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా తమ కొడుకు సంతోష్ అవయవాల్ని దానం చేసి మరో ఏడుగురు జీవితాల్లో వెలుగును నింపిన పుణ్య దంపతులు సంతోష్ తల్లిదండ్రులని కొనియాడారు. ఈ భూ ప్రపంచంలో ఎన్నో కోట్ల జీవరాసులు ఉన్నాయని, అన్ని జీవరాసుల్లోకెల్లా అతి ముఖ్యమైన జన్మ మానవ జన్మని, మానవ జన్మ సుకృతం కావాలంటే బ్రతికినన్నాళ్లు మనకు ఉన్నంతలో సమాజానికి మన శక్తి కొద్ది ఏదో ఒక సహాయం చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని వారు తెలిపారు. సంతోష్ తల్లిదండ్రులు ఊడుగుల ఐలయ్య మంజుల,కుటుంబ సభ్యులు ఊడుగుల లింగయ్య కేతమ్మ ,రాకేష్ ,బాల్యమిత్రులు కొండ కార్తీక్,సాదు ఉదయ్ కిరణ్, ఎన్నం లిఖిత్, సెగ్గెమ్ శ్యామ్,గ్రామ పెద్దలు గోడిశాల సంజీవరావు, ఎడ్ల శ్రీను, గంట కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటించి వినియోగదారుల మన్ననలు పొందాలి

- షాద్ నగర్ హాజిపల్లి రోడ్డులో శ్రీ లక్ష్మీనరసింహా వుడ్ వర్క్ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి19:** నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, వినియోగదారుల మన్ననలను పొందుతూ ఆర్థికంగా ఎదగాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణం హాజిపల్లి రోడ్డు లో బీఆర్ఎస్ కార్యకర్త ప్రవీణ్ చారి ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహ వుడ్ వర్క్ షాప్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. స్వయం ఉపాధితో రాణిస్తూ తోటి కార్మికులకు కూడా ఉపాధిని కల్పించడం సంతోషకరమని, వస్తువుల తయారీలో కచ్చితంగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని, వినియోగదారులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ పీఏసియస్ చైర్మన్ విఠల్, కౌన్సిలర్లు యుగంధర్, చింటూ నాయకులు నగరం శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలో శ్రీవిద్యా స్కూల్ ప్రభంజనం

- అబాకాస్ పరీక్షలో ఉమ్మడి జిల్లా టాపర్స్
- ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు

**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 19:** పాపన్నపేట ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్ పరీక్ష లో పాపన్న పేట శ్రీ విద్యా విద్యార్థినిలు ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి మూడు క్యాటగిరిలలో జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ లు సాధించారు. సంగారెడ్డి జిల్లా కందిలో విశ్వం ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో కొత్వాల్ హైస్కూల్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉమ్మడి జిల్లా నుంచి 32 స్కూల్స్ కు చెందిన 440 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల పాపన్న పేటకు చెందిన శ్రీజ స్టార్ జూనియర్ స్థాయి పరీక్షలో మొదటి ర్యాంకు సాధించింది. ..జూనియర్ స్థాయి లో షిజా తనాయి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించగా సీనియర్ స్థాయి పరీక్షలో ఆఫ్షా ద్వితీయ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి లో అబాకస్ పరీక్షల్లో శ్రీ విద్యా స్కూల్ విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి మూడు కేటగిరిల్లో ర్యాంక్ లు సాధించినట్లు వెల్లడించారు. అబాకస్ లో మంచి ర్యాక్ లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్, కరస్పాండెంట్ నీలలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు ప్రియాంక, అనురాధ..దుర్గ,,స్రవంతి, ఇందిరా, శ్వేత లు ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.







# ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మలిపెద్ది శ్రీనివాస్ గుప్తను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి19:** ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మలిపెద్ది శ్రీనివాస్ గుప్త ను, అలాగే ఆర్యవైశ్య సంఘం సభ్యులను ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మె సత్యనారాయణ,బుచ్చిగూడ వెంకట్ రెడ్డి న్యాయవాది రాజశేఖర్,కౌన్సిలర్స్ మరియు బిఆర్ఎస్ నాయకులు బచ్చల నరసింహులు,యుగంధర్, సుధీర్,వీరేశం గుప్త,దినేష్ సాగర్,అనుమారి రాజు తదితరులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎంసాని శ్రీనివాసులు,పెద్ది రాం మోహన్, పి. శశిధర్, దండు రాము,అశోక్ మరియు ఇతర ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు




**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 19:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు...ఆదివారం సాయంత్రం ఏడుపాయల కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 10మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.ఆయన మాట్లాడుతూ... వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆదివారం భక్తుల భద్రత దృష్ట్యా ఏడుపాయల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కానిస్టేబుళు ల్ల యాదగిరి, హెూంగార్డు మల్లేశం, తదితరులున్నారు.

# టెంట్లు టెండరు ఖరారు

**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 19:** ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో 2025 మాఘ అమావాస్య,మహా శివరాత్రి జాతర నిర్వహణకు దేవస్థానం ఇటీవల సీల్డ్ టెండర్లకు ఆహ్వానం పలికింది.కాగా టెంట్లు,వంట సామాగ్రి సరఫరా చేయుటకు రూ. 4.60 లక్షల కు యూసుఫ్ పేట కె.సాయిబాబా కు హక్కు కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాదికారి చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు.



## సురక్ష హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**తొలిఅక్షరం/కరీంనగర్, జనవరి 19:** కరీంనగర్ గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం విజ్ఞాన్ కాన్వెంట్ స్కూల్ లో సురక్ష హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్.చొక్కారపు రాము దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేశారు. సురక్ష హాస్పిటల్ డాక్టర్ చోక్కారపు రాము మరియు హాస్పిటల్ సిబ్బందిని విజ్ఞాన్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ భాను చైతన్య ఆధ్వర్యంలో మెమొంట్ ఇచ్చి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ గన్నేరువరం గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ చోక్కారపు రాము మాట్లాడుతూ అత్యధికంగా వృద్ధులు పాల్గొన్నారని వారికి సహకరించిన విజ్ఞాన్ కాన్వెంట్ స్కూల్ యజమాన్యానికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. సురక్ష హాస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 12 మంది పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు




**తొలిఅక్షరం/జగిత్యాల, జనవరి 19:** జగిత్యాల పరిసర ప్రాంతాలకు చెందిన 12 మంది నిరు పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు ఓ ఆసుపత్రిలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నిర్వహించారు. అనంతరం ఉచిత మందులు, కంటి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అద్దాలు కౌన్సిలర్ అల్లే గంగసాగర్, డా. విజయ్, నాయకులు శ్రీనివాసరావు, ప్రభాత్ సింగ్ ఠాగూర్, రాజమౌళి, రంగు మహేష్ చంద శేఖర్, ఏనుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి రద్దు



**తొలిఅక్షరం/జగిత్యాల, జనవరి 19:** జగిత్యాల కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి సర్వే కొనసాగుతున్న నేపథ్య ంలో జిల్లాలోని అధికారులందతా క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు తెలిపారు.

## టీఎస్‌టియు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**తొలిఅక్షరం/జగిత్యాల, జనవరి 19:** TSTUజగిత్యాల జిల్లా శాఖ నూతన సంవత్సర - 2025క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము మరియు టి ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చందూరి రాజిరెడ్డి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు. జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాస్ రెడ్డి పోచంపల్లి కొమురయ్య జిల్లా ఆర్థిక కార్యదర్శి లింగంపల్లి లచ్చయ్య నాయకులు అల్లే పరమేశ్వర్ కటకం సురేందర్ రవి సత్యనారాయణ విజయ్ మహేందర్ సాయి బి శ్రీధర్ దేవదాస్ కృష్ణారెడ్డి మరియు విశేష సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.



# రైతులు పండించి పంటకు కన్నం వేసిన మహాచోరులు..

**● వడ్ల బస్తాల దొంగలు అరెస్ట్.. ● 11 కేసులలో 8 మంది పై కేసు నమోదు.. 4లక్షల విలువైన 359 వడ్ల బస్తాలు స్వాధీనం 8 మంది పై కేసు నమోదు... ● ఎస్సై చిర్ర రమేష్ బాబు..**





**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 20:** రైతులు పండించిన పంటను అతిచకచక్యంగా తస్కరించి సొమ్ము చేసుకుంటున్న ముఠాను అరెస్టు చేసి కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రమేష్ బాబు వెల్లడించారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్సై రమేష్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మెచరాజుపల్లి వద్ద నెల్లికుదురు ఎస్.ఐసిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వెహికల్ వేగంగా అనుమాస్పద్ధంగా వెళ్తుంటే వాహనాన్ని ఆపి తనిఖీ చేసి విచారించగా 50 వడ్ల బస్తాలు ఉన్నాయి, ఇవి ఎక్కడివి అని అడగగా డ్రైవర్ పేరు హలవత్ సాగర్, కొత్తూరు జీపీ రాపర్తి మండలం అతను కేసముద్రం మార్కెట్ లో రాము, నెహ్రు అనే వ్యక్తులకు అమ్ముతున్నట్లువెల్లడించారని,వారిని పూర్తిగా విచారించగా మహబూ బాబాద్ జిల్లా మేచరాజుపల్లి,50, తొర్రూర్ -30,పూసపల్లి -30,ఇనుగుర్తి -20 బస్తాలు మొత్తం 4 దొంగతనాలు వరంగల్‌లో రాయపర్తి లో 104 బస్తాలు, నెక్కొండ లో 75,పర్వతగిరి లో 30 మొత్తంగా 359 బస్తాలు కేసముద్రం లో స్వాధీనం చేసుకోవడంజరిగిందన్నారు ఇట్టి దొంగ తనంలో 8 మంది పైన కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రాయపర్తి గ్రామానికి చెందిన సాగర్ మరో 5గురు మైనర్లు కలిసి దొంగిలించ బడిన బస్తాలన కేసముద్రం మండల.కేంద్రానికి చెందిన బానోత్ నెహ్రూ, రాయపర్తికి చెందిన భానోత్ రాములకు విక్రయించడం జరిగిందన్నారు.దొంగిలించి బడిన బస్తాలను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.

---

# ఘనంగా మీరా సంగీత మండలి 41వ వార్షికోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి19:** తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో మీరా సంగీత మండలి హనుమకొండ ఆధ్వర్యంలో 41 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ త్యాగరాజు ,విష్ణు నారాయణ బాత్కండే, శ్రీ విష్ణు దిగంబర పలుస్కర్ ల ఆరాధన మహోత్సవం హనుమకొండ లోని సామా జగన్మోహన్ ఆడిటోరియం నందు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు సంగీత ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగింది.పుల్లూరు సుధాకర్ ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ సామాజికవేత్త కాజీపేట పురుషోత్తం,తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్మోహన్ రావు,ప్రముఖ కవి రచయిత పొట్లపల్లి శ్రీనివాసరావు లు అతిథులుగా పాల్గొని



యువతకు సంస్కృతి సంప్రదాయాల పట్ల మీరా సంగీతమండలి చేస్తున్న సంగీత సేవలను ఎంతో కొనియాడారు.సంగీత పరిరక్షణ కోసం ప్రభుత్వం కూడా అనేక రకాలుగా ఆదుకోవాలని కళాకారులను ఎంతగానో ప్రోత్సహించాలని అదే విధంగా సంగీత కలను పౌరులకు నేర్పించి, సంగీత వాగ్గేయకారుల ఉత్సవాలు చేయడం వలన ముందు తరాలకు సంప్రదాయాలను అందించిన వారు అవుతామని వారు అన్నారు.మీరా సంగీతమండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది.తల్లితండ్రులు పిల్లకు సంగీతం,సాహిత్యం,క్రీడల పట్ల ఆసక్తి కల్పించే బాధ్యత తీసుకోవాలని వారు కోరారు.గత నాలుగు దశాబ్దాలుగా చేసిన సేవ చక్కని ఫలితాలు ఇచ్చినది, దీనికి కార్యవర్గ సభ్యుల కృషి,సభ్యుల సంపూర్ణ సహకారమే అని తెలిపారు.స్థానిక కర్ణాటక సంగీత కళాకారులు త్యాగరాజస్వామి



పంచరత్న కీర్తనల గానం చేశారు.అనంతరం భద్రకాళి శేషు శ్రీ త్యాగరాజ స్వామి వారి సోదాహరణ ప్రసంగం అందించారు. శాస్త్రీయ సంగీత ప్రాముఖ్యత తగ్గకుండా ఉండేందుకు పిల్లల పాఠ్య పుస్తకాలలో శతక,క్రీడా విషయాలు చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రముఖ వేణువు విద్వాంసులు చిన్మయ విద్యాపీట్ పూణే ప్రొఫెసర్ జయతీర్థ కులకర్ణి వేణువు వాదన సంగీత కచేరి అధ్యంతం అలరించింది.వారికి తబలాపై ప్రొఫెసర్ అతుల్ కామ్లీ సహకారం చేశారు.వారి అద్భుత మేళనము ప్రేక్షకులను రంజింప చేసింది.తదనంతరం గుమ్మడి జనార్ధన్ సితార కచేరి ప్రేక్షకులను ఎంతగానో అలరింపజేసింది. ఎంతో మంది సంగీత కళాకారులు వాయిద్య కళాకారులు పాల్గొని చక్కని సంగీత ప్రదర్శనలు చేశారు.కూనూరు హిమ



తేజ కూచిపూడి నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.జియావుద్దీన్ ప్రదర్శన హాజరైన వారిని సంతోషపరిచింది.ఈ కార్యక్రమంలో మండలి గౌరవ సలహాదారులు వనం లక్ష్మీ కాంతారావు,మీరా సంగీత మండలి కోశాధికారి శ్రీ నాగ నారాయణ,కీర్తి లక్ష్మణ్,టీ.చిన్నికృష్ణ,తబల విద్వాంసులు వాజిద్ హుస్సేన్,గటం కళాకారుడు ఇందారం నాగేశ్వరరావు,శ్రీనివాస్ కూనూరు,కుక్కొండ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ వీ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి లక్ష్మణాచారి వాఖ్యానం కార్యక్రామానికి వన్నె తెచ్చే విధంగా ఉంది.కూనూరు సుగుణ స్మృతి పురస్కారం వారి కుమారులు కూనూరు శ్రీనివాస్, మురళి వాయిద్య కళాకారులు ఈగ సాంబ య్యకి పురస్కారాన్ని అందజేశారు.దాదాపు 10 గంటల కార్య క్రమం విజయవంత మవడమే కాక హాజరైన కళాకారులను, అభిమానులను సంతోషపరిచింది. పాల్గొన్న ప్రతి ఒక్క




కళాకారులను శాలువ, మెమెంటోతో సత్కరించారు. వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతముగా ముగిసింది.

---

# నేడు జరిగే వేల "గొంతులు, "లక్షల డప్పుల మాదిగల డప్పు కళాకారుల మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయండి "

**● ఏమ్మెస్పి సీనియర్ నాయకులు, ఆరెపల్లి పవన్ మాదిగ**


**తొలి అక్షరం/హసన్‌పర్తి, జనవరి 19:** మాదిగ డప్పు కళాకారుల ఆధ్వర్యంలో జరిగే సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం కోసం హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగలు మాదిగ ఉప కులాలు డప్పులతో వేలాదిగా తరలివచ్చి ఎస్సీల వర్గీకరణ సాధనలో ముందు వరుసలో ఉండాలని ఏమ్మెస్పి సీనియర్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ తెలిపారు.ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ, కవులు, గాయకులు, కళాకారులు, మేధావులు, ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు.ఎస్సీ ల



వర్గీకరణ సామాజిక న్యాయాన్ని కోరే ఎస్సీ ఎస్టీ, బీసీ, ఆగ్రకుల మేధావులు మాతో పాటు వచ్చి. ఎస్సీ ల వర్గీకరణ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# రేషన్ కార్డ్ దారులకు గుడ్ న్యూస్...

**- మాలోత్ మహాలక్ష్మి 15వ డివిజన్ ఇంచార్జీ...**



**తొలిఅక్షరం/కరీంనగర్,జనవరి 19:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. జాబితాలలో పేరు లేని వారు ఆందోళన చెందొద్దని గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. కులగన ఆధారంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కార్డులను ఇస్తామని చేశారు. ఇక పాత రేషన్ కార్డులు తొలగిస్తారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంపై మంత్రి ఉత్తమ్ కుమార్ స్పందించారు. అలాంటిదేమీ ఉండదని, పాత రేషన్ కార్డులలో కొత్త సభ్యులను చేస్తామని చెప్పారు. గత పది సంవత్స రాల టిఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా ఇవ్వలేదని మన రేవంత్ రెడ్డి, నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన అందరికీ రేషన్ కార్డులను ఇంటింటి సర్వే ద్వారా అందిస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల విషయంలో ప్రతిపక్షాల మాటలు విని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

# నేడే 10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమి పూజ

**- విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి**





**తొలిఅక్షరం/వెల్గటూర్, జనవరి 18 :** జగిత్యాల జిల్లా ధర్మపురిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి, ధర్మపురి మున్సిపాలిటీలో టీ.యు.ఎఫ్.ఇ.డి.సి.నిధుల ద్వారా మంజూరు అయినా సుమారు 10 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ తో కలసి శంకుస్థాపన చేయనున్నారు. 1.సాయి బాబా టెంపుల్ గుడి దగ్గర2.పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర గెస్ట్ హౌస్ కి వెళ్ళు దారి,3.కూరగాయల మార్కెట్ దగ్గర4.అంగ్లోవేదిక్ స్కూల్ దగ్గర మరియు జక్కు రవి ఇంటి దగ్గర5. మూలబంద దగ్గర11 వ వార్డు6.కమలపూర్ ఇందిరమ్మ కాలనీకి వెళ్ళే ప్రవేశ దారి 7.కమలాపూర్ ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖాన, చిల్డ్రన్స్ పార్కు కొరకు శంకుస్థాపన,8.7వ వార్డులోనీ అప్పం వారి గల్లి,కెనాల్ పక్కన గల్లి,మిఠాయి గల్లి,వ్యవసాయ మార్కెట్,ఒడ్డేర కాలనీలో శంకుస్థాపనలు చేయనున్నారు.

# వెలిశాలలో విజిట్ అవర్ మజీద్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**తొలిఅక్షరం/టేకుమట్ల, జనవరి 19 :** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఆ గ్రామ మజీద్ - ఈ - తవక్కల్ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన విజిట్ అవర్ మజీద్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్యం మరియు సోదరభావం పెంపొందించడానికి ఇట్టి కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుందని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమ ఉద్దేశం ఇస్లాం మరియు ముస్లిం ల పట్ల ఉన్నటువంటి అపోహలు తొలగి, సమాజ శ్రేయస్సుకు అందరినీ ఏకతాటిమీదకి తీసుకువస్తుందని పేర్కొన్నారు.




# మాజీ ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపైన కేసు నమోదు చేయాలి...




**తొలిఅక్షరం/చొప్పదండి, జనవరి 19:** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పై సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా మరియు కించపరిచే విధంగా ట్రోల్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు రామడుగు పోలీస్ స్టేషన్లో రామడుగు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు అర్జున్ ఆధ్వర్యంలో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లంక మల్లేశం పూదూరి మల్లేశం తడగొండ అజయ్ తడగొండ రాజు జుట్టు అంజయ్య పురాణం రమేష్ జీ అశోక్ కే శ్యాం డి ప్రభాకర్ జి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంపె జరిగే దుశ్ప్రచారాన్ని సంఘటితంగా ఎదుర్కోవాలి!

**● రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు**




**తొలిఅక్షరం/హనుమకొండ, జనవరి 19 :** అనాదిగా కొనసాగుతున్న సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే శక్తులు ఆ ధర్మాన్ని చెడ్డవిగా చూపుతున్నాయని వాటిని సంఘటితంగా ఎదర్కోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నేత కెప్టెన్ లక్ష్మీకాంతరావు పిలుపునిచ్చారు. వరంగల్ పబ్లిక్ స్కూల్ సమావేశ మందిరంలో ఆదివారంనాడు ఉదయం నిర్వహించిన ఆబోపా సంస్థ (ఆల్ బ్రాహ్మణ్ అఫిషియల్ , ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ) తొమ్మిదవ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సనాతన ధర్మం సర్వే జన సుఖినోభవంతు అంటే అందరి హితాన్ని కోరుతుందని ఆయన స్పష్టం చేశారు. దేవదేతలు క్షత్రియులు, ఇతర వర్గాల వారైనప్పటి వారిని కొలిచేది ప్రజలందరని అదే అందులో ముఖ్యంగా బ్రాహ్మణులు, ఇతర వర్గాల ప్రజలని తెలిపారు.కొన్ని ప్రసార మాధ్యమాలలో ఈ అంశంపై పదేపదే డిబేట్లు జరగడం సనాతన ధర్మంపై ఎవరి అభిప్రాయాలను తెలపడం జరుగుతుంది. ఈ అంశంలో వక్రీకరించి మాట్లాడే సరైన సమాదానం చెప్పాలని కోరారు. తొమ్మిది సంవత్సరాల కాలంగా ఆబోపా అనేక కార్యక్రమాలు చేపట్టి సభ్యుల మన్ననలు పొందుతున్నదని కెప్టెన్ కొనియాడారు.సభాధ్యక్షులు ఆబోపా అధ్యక్షుడు లయన్ మోత్కూర్ మనోహర్ రావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేళ సంఘంలో తమ వృత్తిలో సేవలంది ఉద్యోగ విరమణ చేసిన వారితో పాటు నిష్టాతులై వారిని ఎంపిక చేసి తగిన గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం ఈ అవార్డులు కడిపికొండకు చెందిన కొండపర్తి కీ.శే.కొండర్తి మాధవరావు రిటైర్డ్ టీచర్, కొండపర్తి సుధాకర్ రావు వాయుసేన మాజీ ఉద్యోగి స్మారకార్ధం వారి కుటుంబ సభ్యులు అందచేశారని తెలిపారు.కాకతీయ యూనివర్సిటీ గణిత శాస్త్ర మాజీ అధిపతి యస్.యస్.వి.యన్. శర్మ మాట్లాడుతూ.. బ్రాహ్మణ కుటుంబాలు ఆర్ధికంగా,ఉద్యోగ పరంగా నిలదొక్కుకోవాలంటే వారి ఆలోచనా విధానాలు మార్చుకోవాలని పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా జీవన విధానాన్ని అకవర్చుకోవాలని కాని, పూర్వకులనుండి వస్తున్న సాంప్రదాయాలకు దూరం కాకుడదని కోరారు.ఉత్తర భారతదేశంలో అనేకమంది బ్రాహ్మణులు ఉపాధిలేక తాము ఎంచుకున్న జీవన విధానం కొనసాగిస్తున్నారని తెలిపారు.తాను ఉద్యోగ విరమణ చేసిన తరువాత ఎక్కువ సమయాన్ని పేద వారికి తనకున్న పరిజ్ఞానాన్ని పెంచేందుకు అదేవిధంగా అష్టావధానాలకొరకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.వాయు విభాగానికి చెందిన శ్రీహర్ష తన ఉద్యోగ జీవితంలో వాయుసేన ద్వారా దేశానికి సేవలను తెలిపారు. సీనియర్ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వర రావు,సీనియర్ జర్నలిస్టు పి.వి. మదన్ మోహన్, చిట్టంపల్లిరవీందర్ రావు,కొండపర్తి రవీందర్, శ్రీనివాసరావు ముసిపట్ల, మోత్కూరి వెంకట్, ప్రవీణ్, జితేందర్రావు, మహేందర్, ప్రవీణ్, ధరణీధర్ రావు,ముదిగొండ యస్ శర్మ, రంగారావు మల్లంపల్లి,కొండపర్తి శ్రీధర్, ఇందిరాదేవి, రమాదేవి, మంజుల,ప్రభృతులు పాల్గొన్నారు.

# ఎస్టిపిపీ యాజమాన్యానిది తప్పుడు ప్రచారం..!

**తొలిఅక్షరం/రామగుండం, జనవరి 19:** గత 18 వ తారీకు నాడు సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టులో హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్కరోజు టోకెన్ సమ్మె సంపూర్ణంగా విజయవంతం కావడం జరిగింది. సింగరేణి యాజమాన్యం మాత్రం చావు దప్పి కళ్ళు లొట్టబోయిన విధంగా చతికిల పడ్డప్పటికీ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నది. ఎస్ టి పి పి లో 1040 మంది కార్మికులు సమ్మెలో పాల్గొని ప్రధాన గేటు ముందు ధర్నా మరియు నిరసన కార్యక్రమాన్ని జరిపిన విషయం ప్రజలందరికీ తెలుసు. కానీ సమ్మె జరగలేదని ఉన్నతాధికారుల మెప్పు పొందడం కోసం ఎస్ టి పి పి యాజమాన్యం అసత్య ప్రచారం చేస్తుంది. ఇప్పటికైనా కళ్ళు తెరిచి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్ ఎం ఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నాం. లేనిచో నిరవధిక సమ్మెను చేయడానికి వెనుకాడబోమని హెచ్చరిస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులందరూ సమస్యలు పరిష్కారం కానట్లయితే నిరవదిక సమ్మెకు సిద్ధంగా ఉండాలని హెచ్ ఎం ఎస్ విజ్ఞప్తి చేస్తుంది. ఒక్కరోజు సమ్మెను విజయవంతం చేసిన సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికులందరికీ మరియు సహకరించిన పోలీసు సిబ్బందికి హెచ్ ఎం ఎస్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, ఎస్ టి పి పి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు, విక్రమ్, సాయి కృష్ణారెడ్డి, ప్రదీప్ రెడ్డి, చిప్పకుర్తి సంపత్, నవీన్ చారి, సంతోష్, సత్యనారాయణ చారి మరియు హెచ్ఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# వాటర్ ప్లాంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్







**తొలిఅక్షరం/వర్ధన్నపేట, జనవరి 19:** వర్ధన్నపేట మండల పరిధిలోని బొక్కల గూడెం (వెంకట్రావు పల్లె ) గ్రామానికి చెందిన ఎస్. ఎల్.ఐటీ, అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో సుమారు రూ. 2 లక్షల రూపాయల వ్యయంతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలు పాటిస్తూ పే బాక్ టు సొసైటీ అనే నినాదంతో కంపెనీ ఎస్. ఎల్.ఐటీ, అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం వారు కంపెనీ ఎంప్లాయ్ అందరు ఒక గొప్ప ఆలోచన తో పల్లెలో ఉండే ప్రజలకు సచ్ఛమైన మంచి నీరు అందించాలనే సదు ఉద్దేశంతో ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు అందరికి అభినందించి అలాగే గ్రామంలో ఉన్న చిన్నచిన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానన్నారు. అనంతరం కంపెనీ యాజమాన్యం వారిని ఎంప్లాయ్ లను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించారు. తదనంతరం కంపెనీ యాజమాన్యం వారు ఎంప్లాయిస్ అందరూ కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజుని శాలువాతో ఘనంగా సత్కరించారు. వాటర్ ప్లాంట్ దాతలు శివకవి సంతోష్ - మమత, శివకవి లింగమ్మ - చంద్రయ్య, సందీప్ - ప్రత్యూష, సద్దుల రాఘవేందర్- శ్రీలత, కొంతల వంశీ వరప్రసాద్ రెడ్డి, వెలుకుర్తి నవీన్, ఒంటెల సన్నీ రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, రిషికేశ్ రెడ్డి, అక్కల హంసిక, గొల్ల మల్లికార్జున్ తదితరులువర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ మండల మహిళ అధ్యక్షురాలు కర్ర మాలతి - శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం.డి వలిపాషా, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల, గ్రామ కాంగ్రెస్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# న్యాయ వాదుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన న్యాయమూర్తి...



**తొలిఅక్షరం/కరీంనగర్, జనవరి 19 :** ప్రతి రోజు బిజి బిజి గా ఉండే న్యాయ వాదులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలను కరీంనగర్ జిల్లా స్పెషల్ కోర్టు (ఎసిపి) న్యాయ మూర్తి కుమార్ వివేక్ పోటీలను ప్రారంభించారు. ఆదివారం స్థానిక లయోలా కళాశాల రేకుర్తి లో నిర్వహించిన న్యాయ వాదుల క్రికెట్ పోటీలను న్యాయ మూర్తులు లక్ష్మి కుమారి, బానోతు రాజేశ్వర్ క్రికెట్ పోటీలను ప్రారంబించి మొదట బ్యాట్, బౌలింగ్ వేసి న్యాయ వాదులను క్రీడ స్ఫూర్తి కల్పించారు. న్యాయ వాదులు ఏ, బి, సి, డి, ఈ టీమ్లుగా ఏర్పడి పోటీలు జరుగగా ఫైనల్ లో సి టీమ్ డి టీమ్ మధ్య పోటీలో సి టీం విన్నర్గా, డి టీము రన్నర్ గా గెలిచారు. కార్యక్రమం లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. క్రికెట్ ఇన్చార్జి లుగా మడిపెల్లి రవి, టి రఘువీర్ లు, ముత్యాల తిరుపతి రెడ్డి కామెంటేటర్ గా న్యాయ వాదులను అలరించారు. గెలిచిన టీమ్ లకు ఈనెల 26 న జిల్లా ప్రధాన మూర్తి బి ప్రతిమ బహుమతులు అందజేస్తారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తొలిఅక్షరం/పరకాల, జనవరి 19:** మొగుళ్ళపల్లి మండలంలోని రంగాపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 25 వసంతాల పూర్వ విద్యార్థుల అపూర్వ, అత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 25 ఏండ్ల తర్వాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. మండల పరిధిలోని రంగాపురం గ్రామ జేడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆట్టహాసంగా జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఎమోషనల్ అయ్యారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈనాడు వివిధ స్థాయిల్లో ఉన్నామని విద్యార్థులు గురువులను కొనియాడారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, రవీందర్, తిరుపతి రెడ్డి, గణపతి రెడ్డి , వెంకట రాజం, రాజిరెడ్డి, సత్యనారాయణ, సాంబయ్య, రంగారావు లు పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ముగింపులో భాగంగా విద్యార్థులు ఆడి పాడి సందడి చేశారు.